క్లుప్తంగా

బస్సు యాత్ర విజయవంతం

● అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు


రెడ్డి శాంతి, ఎమ్మెల్యే, పాతపట్నం

ఎల్.ఎన్.పేట: సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేసినందుకు అన్ని వర్గాల వారికి పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం జరిగిన సామాజిక సాధికార యాత్రకు విచ్చేసిన ప్రజలకు, సభలో పాల్గొన్న మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, పోలీసులకు, ఇతర ఉద్యోగులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సాధికార యాత్ర విజయంతానికి ఎంతగానో సహకరించిన స్థానిక వ్యాపారులకు రుణపడి ఉంటామన్నారు.

భూసర్వే పూర్తి చేయాలి


రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ రంగయ్య

సరుబుజ్జిలి: భూముల రీసర్వే త్వరగా పూర్తచేయాలని శ్రీకాకుళం ఆర్డీఓ సి.హెచ్.రంగయ్య ఆదేశించారు. నందికొండ గ్రామంలో క్షేత్రస్థాయిలో జరిగిన భూ సర్వేను గురువారం పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో భూ సర్వేరి కార్డులు తనిఖీ చేశారు. సర్వేలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా వారికి ముందస్తు సమాచారం అందించాలని సూచించారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ, భూసర్వే డిప్యూటీ తహసీల్దార్ నీలిమ, సర్వేయర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలి


విద్యా ప్రమాణాలు పరిశీలిస్తున్న ఎంఈఓ

సారవకోట: విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ ఎం.వి.రమణ సూచించారు. మండలంలోని చిన్నకిట్టాలపాడు ప్రాథమిక పాఠశాలలో గురువారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఎంఈఓ-2 భూలక్ష్మి ఉన్నారు.

తిమడాం వాసికి ఆర్‌బీఐలో మేనేజర్ కొలువు


నవీన్ కుమార్

జలుమూరు: మండలంలోని తిమడాం గ్రామానికి చెందిన సిరిసెల్లి నవీన్ కుమార్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజర్ పోస్టుకు ఎంపికయ్యారు. గురువారం ఫలితాలు విడుదలైనట్లు నవీన్‌కుమార్ తెలిపారు. ప్రాథమిక, హైస్కూల్ విద్య నరసన్నపేటలో, ఇంటర్ విశాఖపట్నంలో, ఇంజినీరింగ్ కాంచిపురం ట్రిపుల్ ఐటీ(చెన్నయ్)లో పూర్తి చేశారు. యూనియన్ బ్యాంక్(రాజమండ్రి)లో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. నవీన్ కుమార్‌ది వ్యవసాయ కుటుంబం. నవీన్‌ను తల్లి శాంతమ్మ, గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థి విభాగం రాష్ట్ర సెక్రటరీగా బాలకృష్ణ



సారవకోట: మండలంలోని పెద్దలంబ గ్రామానికి చెందిన కొండాల బాలకృష్ణను వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర సెక్రటరీగా నియమితులైనట్లు పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. గత సాధారణ ఎన్నికల నుంచి పార్టీ బలోపేతానికి ఆయన కృషి చేశారు. ఈ నియామకంపై మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్యకు బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

మెళియాపుట్టి కార్యదర్శిగా అప్పారావు



మెళియాపుట్టి: మెళియాపుట్టి పంచాయతీ కార్యదర్శిగా (అదనపు బాధ్యతలు) చింతల అప్పారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వసుంధర కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బి.కృష్ణారావు ఇదివరకు మెళియాపుట్టి ఇన్‌చార్జిగా పనిచేశారు. పద్మ, పెద్దపద్మాపురం గ్రామ పంచాయతీల కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అప్పారావుకు బాధ్యతలు ఇస్తూ ఎంపీడీఓ చంద్రకుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు

హిరమండలం: విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు అన్ని ప్రభుత్వ పాఠశాలల వద్ద నిర్వహించాలని ఎంఈఓ రాంబాబు సూచించారు. ఈ మేరకు గురువారం ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల వ్యక్తిగత, విద్యార్థుల గ్రూపు, ఉపాధ్యాయులతో కలిపిన ప్రాజెక్టులను ప్రదర్శించాలన్నారు. మండల స్థాయిలో ఈ మూడు విభాగాలను ప్రదర్శించి విజేతలను ఎంపిక చేయాలన్నారు. మండలంలో ఉత్తమ ప్రదర్శనలుగా నిలిచిన మూడు విభాగాల ప్రాజెక్టులు జిల్లా స్థాయిలో ప్రదర్శనకు పంపిస్తామన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన నాయకులు


సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన శాసనసభ స్పికర్ తమ్మినేని సీతారాం, మంత్రి ధర్మాన ప్రసాదరావు

జిల్లాలోని పలాస నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు గురువారం విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పలువురు ప్రాజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. సీఎం జగన్‌ను కలిసిన వారిలో శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, నరసన్నపేట ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య తదితరులు ఉన్నారు. - సాక్షి నెట్‌వర్క్


నరసన్నపేట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


నరసన్నపేట: సీఎం జగన్‌తో పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య


సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



సీఎం జగన్‌తో కరచాలనం చేస్తున్న ఆమదాలవలస మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు కోట గోవిందరావు



ఎల్.ఎన్.పేట: సీఎం జగన్‌తో కరచాలనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎల్.ఎన్.పేట మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి


సీఎం జగన్‌ను కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతాడ రవికుమార్


ఎల్.ఎన్.పేట: సీఎం జగన్‌ను కలిసిన హిరమండలం పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్

సీఎం జగన్‌తోనే సుపరిపాలన


నరసన్నపేట: యారబాడు అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


జలుమూరు: జోనంకిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సాధ్యమని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. పలు గ్రామ సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయం పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేశారు. గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జెండాలను ఆవిష్కరించారు. గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి గల వ్యత్యాసాలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

పలాస సభకు తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు


సభకు బయలుదేరిన నరసన్నపేట నాయకులు

నరసన్నపేట: జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పలాస లో నిర్వహించిన బహిరంగ సభకు నరసన్నపేట నుంచి వైసీపీ ప్రదాన నాయకులు తరలి వెల్లారు. ప్రజా ప్రతినిధులు, సీనియర్ కార్యకర్తలు అందరూ సభకు రావాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచించడంతో నరసన్నపేట నుంచి ఎంపీపీ ఆరంగి మరళితో పాటు పలువురు నాయకులు తరలివెల్లారు. రాజాపు అప్పన్న, బొబ్బాది ఈశ్వరరావు, సతివాడ రామినాయుడు, అవ్వ రవి, తోట బార్గవ్, కనపల అరవింద్ లతో పాటు పలువురు సీఎం సభలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస: 33/11 కె.వి ఆమదాలవలస సబ్–స్టేషన్ పరిధిలో గల 11 కె.వి.టౌన్-1, ఫీడర్ పరిధిలో గల శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస వెళ్లే రహదారి వెడల్పు కారణంగా గతంలో స్తంభాలు వేశారు. వాటికి తీగలను శుక్రవారం అమర్చనున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ భయ్యన్నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. నందగిరిపేట, సనపలవనిపెట, నాదానపురం, కంచవానిపేట, తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

రుచి, శుచి తప్పనిసరి


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈఓ దాలినాయుడు

నరసన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం రుచి, శుభ్రంతోపాటు మెనూ ప్రకారం ఉండాలని ఎంఈఓ పేడాడ దాలినాయుడు అన్నారు. మండలంలోని దూకులపాడు యూపీ స్కూల్‌ను తనిఖీ చేసి ఉపాధ్యాయుల పనితీరు, మధ్యాహ్న భోజనం అమలును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ప్రమాణాలు మెరుగుపడాల్సి ఉందన్నారు. మరింత బాధ్యతగా ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ మహిళలకు పలు సూచనలు చేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


విద్యుత్‌శాఖ ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్లు

హిరమండలం: గ్రామ గ్రేడ్-2 లైన్‌మెన్లను (ఎనర్జీ అసిస్టెంట్లు) సచివాలయం, విద్యుత్‌శాఖల్లో ఏదో ఒక శాఖ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ మేరకు గురువారం హిరమండలం విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వరరావుకు, ఎంపీడీఓ బి.శైలజాకు వినతిపత్రం అందించారు. ఎల్ఎన్‌పేట, హిరమండలం మండలాలకు చెందిన ఎనర్జీ అసిస్టెంట్లు తమ సమస్యలను విన్నవించారు. సచివాలయం పరిధిలో 18 శాఖలకు చెందిన సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినా.. తమను మాత్రం విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయం పరిధిలోని సేవలతోపాటు విద్యుత్‌శాఖలో వివిధ రకాల సేవలు 24 గంటలు అందిస్తున్నామన్నారు. సచివాలయ ఉద్యోగులకు సమయపాలన, సెలవులు ఉన్నాయన్నారు. ఎనర్జీ అసిస్టెంట్లు వి.రాజు, పూర్ణచంద్రరావు, వెంకటేష్, గోవిందరావు, మిన్నారావు, సుబ్రహ్మణ్యం, హరి, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు సీఎం జగన్ హామీ

నరసన్నపేట: నియోజకవర్గంలో బొంతు ఎత్తిపోతల పథకంతోపాటు ఇతర పెండింగ్ పనులు పూర్తిచేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. గురువారం పలాసకు వచ్చిన సీఎం జగన్‌నుకు కలిసి గతంలో నరసన్నపేట వచ్చినప్పుడు ఇచ్చిన హామీల మేరకు నిధులు మంజూరు చేయాలని కోరానన్నారు. వెంటనే సీఎం జగన్ తన ప్రత్యేక కార్యదర్శి ధనుంజయ రెడ్డికి నిధులు మంజూరు చేయించాలని సూచించారని తెలిపారు. విజయవాడ వెళ్లిన వెంటనే తగిన చర్యలు తీసుకోనున్నట్లు ధనుంజయ రెడ్డి హామీ ఇచ్చారన్నారు.

నేడు స్పీకర్ పర్యటన

సరుబుజ్జిలి: మండలంలోని కొండవలస, యరగాం గ్రామాల్లో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు ఆమదాలవలసలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు కొండవలస, యరగాం గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

సరుబుజ్జిలి: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎఫ్ఎల్ మోటివేటర్ సి.హెచ్.వెంకటేష్ తెలిపారు. ఆర్బీఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టీ సంస్థ ఆధ్వర్యంలో కళాకారుల ద్వారా చినకాగితాపల్లి గ్రామంలో గురువారం ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. మహిళా పోలీస్ భాగ్యలక్ష్మి, కళా జాతర బృందం సభ్యులు శంకరరావు, సత్యనారాయణ, రామారావు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మె


పొందూరు: సమ్మె చేస్తున్న తపాలా జీడీఎస్ సిబ్బంది


నరసన్నపేట: నినాదాలు చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

పొందూరు: అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం (జీడీఎస్) ఎన్ఎఫ్‌పీఈ ఇచ్చిన నిరవధిక సమ్మె పిలుపుమేరకు జీడీఎస్ సిబ్బంది స్థానిక సబ్ పోస్టు ఆఫీస్ ఎదుట గురువారం నిరసన దీక్ష ప్రారంభించారు. గ్రామీణ డాక్ సేవకుకు సీనియారిటీ ప్రాతిపదికన వెయిటేజ్ కల్పిస్తూ 2018 జనవరి 1 నుంచి జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రాట్యూటీ రూ.5 లక్షలకు పెంచాలన్న న్యాయ సమ్మతమైన కోరికను వెంటనే అమలు చేయాలని పట్టుబడుతున్నారు. నగదు రహిత వైద్య సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నారు. 12, 24, 36 సంవత్సరాల సర్వీస్‌కు మూడు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా చేరిన జీడీఎస్‌లకు రెండో స్కేలు ఇనివ్వాలని కోరుతున్నారు. సమ్మెలో బెవర అప్పారావు, పొందూరు, లయిదాం సబ్ పోస్టాఫీసుల పరిధిలోని జీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

హిరమండలంలో..

హిరమండలం: తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పోస్టల్ ఉద్యోగులు గురువారం స్థానిక పోస్టల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. పోస్టల్ సంఘ నాయకులు మాట్లాడుతూ అఖిల భారత పోస్టల్ ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జగదీష్‌ప్రసాద్, నవీన్, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేటలో..

నరసన్నపేట: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోస్టల్ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. నరసన్నపేట పోస్టల్ కార్యాలయం వద్ద గురువారం సమ్మె నిర్వహించారు. పోస్టల్ సంఘ ప్రతినిధులు కోటి, పాగోటి అప్పలనాయుడు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మెను విరమించేదిలేదని స్పష్టం చేశారు. కమలేష్ చంద్ర కమిటీలోని సానుకూల సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 14 నుంచి దేశ వ్యాప్త సమ్మెకు పోస్టల్ ఉద్యోగుల సంఘం పిలుపునిచ్చిందన్నారు. ఈడీ సంఘం ఆధ్వర్యంలో సమ్మె జరుగుతుండగా నరసన్నపేట సబ్ పోస్టాఫీస్ పరిధిలో ఉన్న బీపీఎంలు, అసిస్టెంట్ పోస్టు మాస్టర్లు సమ్మెలో పాల్గొన్నారు.

పొందూరులో..

పొందూరు: అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం (జీడీఎస్) ఎన్ఎఫ్‌పీఈ ఇచ్చిన నిరవధిక సమ్మె పిలుపుమేరకు జీడీఎస్ సిబ్బంది స్థానిక సబ్ పోస్టు ఆఫీస్ ఎదుట గురువారం నిరసన దీక్ష ప్రారంభించారు. గ్రామీణ డాక్ సేవకుకు సీనియారిటీ ప్రాతిపదికన వెయిటేజ్ కల్పిస్తూ 2018 జనవరి 1 నుంచి జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రాట్యూటీ రూ.5 లక్షలకు పెంచాలన్న న్యాయ సమ్మతమైన కోరికను వెంటనే అమలు చేయాలని పట్టుబడుతున్నారు. నగదు రహిత వైద్య సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నారు. 12, 24, 36 సంవత్సరాల సర్వీస్‌కు మూడు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా చేరిన జీడీఎస్‌లకు రెండో స్కేల్ ఇవ్వాలని కోరుతున్నారు. సమ్మెలో బెవర అప్పారావు, పొందూరు, లయిదాం సబ్ పోస్టాఫీసుల పరిధిలోని జీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.